" ఏది ఎలాగున్నా నలుగురు చేస్తున్నపని చెయ్యాలి. నలుగురితోపాటు నారాయణ కుల ముతోపాటు గోవిందఅన్నారు. "

" నలుగురు చేస్తున్నారని మనముచేస్తే గొఱ్ఱెలలో లెక్క వేయబడతాము మంచిచెడ్డలు తెలియకుండా ఒకగొఱ్ఱెవెనుక ఒకటి వెళ్ళుతు ది మొదటిది వెళ్ళి గోతిలోపడ్డాక తక్కినవన్నీ గోతిలో పడతాయి. మీసాలుంటే పౌరుషము సూచిస్తాయి. ' రోషములేని మీసము ' అన్నాడు. గడ్డముపుంటేకూడా అంతే రంజిత్ సింగును Lion of Lahore పంజాబుసింహమన్నారు. ఎందుచేత! గెడ్డము మీసములువుంచుకోబట్టే ! మీసాలు గెడ్డాలు వుంచుకొంటూరుగనుకనే, శిక్కులు పౌరుషవంతులైనారు. మనకీ యూడంగి అలహా డెక్కడనుంచి వచ్చిన దో తెలియకుండావుంది ఆంగ్లకవియగు షేక్‌స్పియరుకు గడముండి. బేకనునకుంది స్పెన్‌సర్‌కువుంది. స్పెయిన్ రాజుకు చక్కని గడ్డాలుండేవి, మొన్నపోయిన మనరాజుగారికి గడ్డముండేది ఆశియాఖండమందు గొప్ప కవీశ్వరుడగు రవీంధ్రనాధటాగూరుకు గడ్డముంది. సురేంద్రనాదబెనర్జీకి గెడ్డంవుంది. వీరందరికంటె గొప్పవారవుదామనా ? మనము మీసాలుగెడ్డాలు తీసివెయ్యటము "

" ఇక లెచ్చరు కట్టిపెట్టు రేపటినుంచి మీసాలు గెడ్డాలు యిన్‌సిస్టింగ్ ఎసోసియేషనుగా తయారవుదాము. నీవు దానికి ప్రెసిడెంటుగా వుండుగాని దాడీలు పెంచి మనమతో మందరికి బోధచేద్దాము. యివాళ్ళకు Good bye " అన్నాడు రాముడు.

నేనుకూడా, " Good bye " అన్నాను.

---

# ప్రేమాహుతి

కె. ఎస్. ప్రకాశరావు.

ఆనాడు పెర్లీటెంపిల్ ఫిలిం. నేనూబయలుదేరేను సినీమాకి. నేనువెళ్లేటప్పటికి ఆటప్రారంభమయింది. ఇంటరవల్ కాస్సేపటికయింది. నాముందర వరుసలో కొంతమంది అమ్మాయిలు కూర్చున్నారు. కాలేజీగరల్సులాగే కనిపించారు వాళ్లలో ఒకమ్మాయి, బుజాలవరకూ వేల్లాడేలోలకులు, చేతికి వాచీ, కాళ్లకి జోడూ,కరాచీశిల్కు చీరెకట్టుకొని నేనెప్పుడో చూచిన అమ్మాయిలాగే కనుపించింది. కాని యెవరో నాకు జ్ఞాపకం రాలేదు. యింతలో ఒకబిళ్లబంట్రోతు వచ్చేడు. ' రామస్వామీ నాలుగు డ్రింకులు తీసికొనిరా ' అంది. దీనినిబట్టి ఒకఆఫీసరు కూతురైవుంటుందని అనుకున్నా. మళ్లీ కాస్సేపటికి ఆటకూడా అయిపోయింది. నేనుబయటకు వెళ్తున్నా, ' మోహన్ ! ఎప్పుడువచ్చేవు ?' అనే కేక వెనుకనుంచి వినిపించింది. వెనక్కి చూచేటప్పటికి యిందాకటి అమ్మాయే నేను ఆప్రయత్నంగా ' ఈవేళేవచ్చే ' నని అనేశాను. ' రేపు మాయింటికి వస్తావుకాదూ ' అంటూ వెళ్ళిపోయింది తనతో వచ్చిన అమ్మాయిలతో.

ఇంతకీ ఆఅమ్మాయి ఎవరో తెలిసింది కాదు. మర్నాడు కాఫీతీసుకొంటుంటే 'మోహన్' గోపాలరావుగారు యీవూరు మళ్లీవచ్చేరు సుమా డిప్యూటీ కలెక్టరుగా. నిన్ను అడిగారు. ఒకమారు వెళ్ల'మని అన్నారు మానాన్నగారు. గోపాలరావుగారికి మానాన్నగారికి ప్రాణస్నేహం. ఇదివరకు మాయింటిప్రక్కనే యుండేవారు. ఆయనిక్కడ తహసిల్దారుగా పనిచేసేరు. తరువాత బదిలీ అయింది. యిప్పటికప్పుడే నాలుగేళ్లైంది. వారికోఅమ్మాయి వుంది. అమ్మాయిపేరు లలిత. నిన్న సినిమాలో కనుపించినమ్మాయి లలితకాదుకాదా!

ఆవేళ ఆదివారం. గోపాలరావుగారింటివద్దేవుంటారని భోజనంచేసి బయలుదేరేను నేనూ వెళ్లేటప్పటికల్లా గోపాలరావుగారు యీజీచైరులో కూర్చొని తాంబూలం వేసుకుంటున్నారు. నన్నుచూచి 'మోహన్! ఎప్పుడువచ్చేవు? రాకూర్చో' అని కుర్చీచూపించేరు. 'అమ్మా! మోహన్ వచ్చాడు' అని కేకవేశారు. యింతలో నేను రాత్రిచూచిన అమ్మాయివచ్చి మోహన్! కారుదగ్గరకు వస్తావని ఆగేను. రాలేదేం? అంది. నీస్నేహితురాండ్రున్నారని రాలేద'ని గమ్మత్తుగా తప్పుకున్నాను. ఇంతకీ ఆఅమ్మాయి గోపాలరావుగారి లలితే. 'మోహన్! నీవిప్పుడు M.B.B.S. చదువుతున్నావట. యింకా ఎన్నేళ్ళుంది కోర్సు' అని గోపాలరావుగారడిగేరు. 'యింకా రెండేళ్లుంద'న్నా. కాస్సేపు యిష్టాగోష్టి అయినతరువాత 'టీటయిమైంది నాన్నగారు రెండి' అంది లలిత. అందరం టీత్రాగడం అయింది. నేనూ లలితకలిసి సాయంత్రం బీచికివెళ్లేం.

ఇల్లాగ కొన్నిరోజులు గడిచాయి. ఒకరోజున మామూలు ప్రకారం బీచికివెళ్లేం. కాస్సేపు అటూయిటూ తిరిగి ఒకచోట కూర్చున్నాం. చీకటి అవుతూన్న కొద్దీజనాభా చిక్కుపోతుంది. చంద్రుడు కూడా ఉదయించాడు. సముద్ర తరంగములపై నుండి వచ్చేటి గాలి హృదయమందు వింత ఆశలను కల్పించుచున్నది. లలిత మెల్లగా నాదగ్గరకు చేరింది. తనతలను నాగుండెలపై చేర్చింది. నేనూ అప్రయత్నంగా ముద్దు పెట్టుకున్నా. లలిత తన చేతులతో నామెడను బంధించి 'మోహన్! నిన్నుప్రేమించా' నంది మెల్లగా. నేను అదిరిపడి 'లలితా! ఏమిటిది' అన్నా. లలిత మళ్లాఅంది ఆముక్కలు. అప్పుడు నాతప్పు నేతెలిసికున్నా. లలిత చేతుల్ని నామెడనుంచి తొలగించి 'లలితా! అపరాధముకాదా? నీవు వివాహితవు సుమా!' అన్నా. 'మోహన్! అవును. నాకు తెలుసును. ఎప్పుడో నన్ను నేను తెలిసికొనలేని వయస్సులో పెండ్లయింది. నాకు ప్రేమభావముదయించిన దాదిగా నాహృదయమునందు నిన్నే ప్రేమించాను. మోహన్! నన్ను ప్రేమించేనని అనవా' అని కన్నీరు కారుస్తూ నన్ను కౌగలించుకొంది. మేము కౌగిటలో యుండగానే ప్రక్కనున్న ఆఫీసునుండి 8 గంటలు వినిపించాయి. నేనుచటుక్కున లేచి, 'లలితా 8 గంటలయింది. యిక వెళదామని లేచేం. త్వరితముగా యిండ్లకు మరలాం.

రాత్రినాకు నిద్రపట్టలేదు. లలితచర్య నాకర్థం కాలేదు. లలిత వివాహిత. ఆమెనట్లు కౌగలించుకొని ముద్దాడుట తప్పుకాదా? లలిత ప్రేమఎటువంటిది, అనేప్రశ్నలు నన్ను బాధిస్తున్నాయి. నాచర్యకు నేను పశ్చాత్తాపపడ్డాను. మర్నాడు

550

లలితను క్షమాపణ వేడుకుందామనుకొన్నాను. కాని 'మోహన్ ! నిన్నే నా హృదయపూర్వకంగా ప్రేమించే' నని లలిత అన్న మాటలు జ్ఞప్తికి వచ్చాయి. అట్లయిన నాతప్పేమియు లేదు నన్నంతగా ప్రేమించిన స్త్రీని ముద్దుపెట్టుకొన్నా అని అనుకొంటూ యుండగానే తెల్లవారింది.

మర్నాడు గోపాలరావుగారింటికి వెళ్ళే కొంతసేపు మాట్లాడిన తరువాత 'మోహన్ యిక్కడింకా ఎన్నాళ్లుంటావ'ని అడిగారు గోపాలరావుగారు. 'అట్టే యింకేన్నాళ్లు. రేపు మెయిలుకి వెళ్తున్నానండి' అన్నా లలిత మొగం వేళేసింది. ఆనాడు సాయంకాలం మామూలుగా లలితా నేను బీచికి వెళ్ళేం. ఆవేళ లలిత ఏమోగాని సంతోషంగా లేదు. పరధ్యానంగా వుంది! మోహన్ మళ్లా ఎన్నాళ్లకొస్తావో కదా !' అంది నెమ్మళంగా వీలుంటే దసరాకువస్తానన్నా. ఏవేటో మాటలు మాటాడుకుంటూ యిళ్ళకు వెళ్లాం.

ప్రయాణంకోసం సామానుసరుకుంటూయుంటే 10 గంటలయింది. మంచంమీద ఒరిగాను. నిద్రవస్తూ వస్తూ ఉంది. ఇంతలో నాతలవైపునుండి 'మోహన్' అన్నపిలుపు వినపించింది. వెనక్కి చూశా. ఇంకెవరు? లలితే! త్రుళ్లిపడి లేచి 'లలితా యింతరాత్రివేళ యిలావచ్చేవేం? లలిత మౌనం దాల్చింది. 'ఎందుకిల్లావచ్చావు? ఎలారాగలిగావు? మాయింటి తలుపులు ఎవరు తీసారు?' అనిఅడిగా. లలితమెల్లగా 'ప్రేమకు తలుపులడ్డురాజాలవు. నేనెలావచ్చింది తరువాత చెప్తాతా. నీపైనుండెడిప్రేమ నన్నిలాయిక్కడకు వచ్చింది. నన్ను నీప్రేమ బంధంబులచే బంధించి నాకోర్క తీర్చవా?' అంటూ నన్ను గట్టిగా కౌగలించుకొని వెక్కివెక్కి ఏడ్చుచున్నది. నాకేమియూ తోచుటలేదు. నాకు తెలియకుండగనే నాకనులవెంబడి నీరు కారుచున్నది. లలితను కౌగిటిలో చేర్చుకున్నా. 'కాని లలితా నీవువివాహితవు. నాపై నీకు ప్రేముండుటతగదు. నేనొక పరపురుషుడను. నీపతివ్రతా ధర్మమును కాపాడుకొనుము. ఈ నీప్రవర్తనవలన నీతలిదండ్రుల కీర్తిపాడగును. మనప్రేమను నీలోనీవు హరింపచేసికొనుము. ఇక నీవింటికి మరలుము" అని లలితను ఓదార్చుతూ అన్నా. లలిత, మోహన్! నిన్ను విడువగలనా? నాతలిదండ్రుల కీర్తిపోయినను సహించేదను కాని నాప్రేమమూర్తిని, నాప్రణయజ్యోతిని నేవిడువగలనా? మనకిలియకకు మనసాఘము సహించకపోయిన మరెచ్చటకైనను పోవుదము. నేనన్నిట సంసిద్ధురాలనై యుంటిని" అంటూ నాపాదములపైబడి కన్నీరు కార్చుచున్నది. నేనేమీ మాట్లాడలేకపోయెను. గడియారము రెండుగంటలు కొట్టే వరకూ మేమట్లే యున్నాం. అప్పుడు నేను 'లలితా మీయింటికిపద. చాలవేళయింది; అనిలేవనెత్తేను.

నేనూ లలితా కలిసి గోపాలరావుగారింటికి వెళ్లాం గోపాలరావుగారు బయట నిలువబడి ఎవరికోసమో ఎదురు చూస్తూయున్నటుల కనిపించింది. కొంప మునిగిందిరా అనుకున్నా. దేవుడు మీద భారం వేసివెళ్లాం 'అమ్మా! రామస్వామి రాలేదా? వాడేమైనాడు? అని అడిగారు గోపాలరావుగారు. వచ్చాడు. మోహన్ యింటివరకూ దిగబెట్టి వెళ్లేడు. నాలకం అయినతరువాత రమ్మన్నాను. వాడుమళ్లీ నాకు కనుపించలేదు. అంది లలిత. సరే, మోహన్ 2 గ. 30 ని. అయింది. యింటికి వెళ్లు రేపుప్రయాణం కూడాను. వెళ్లటప్పుడు మాయింటికి రాసుమా? అన్నారు

గోపాలరావుగారు. లలిత దీనంగా మాట్లాడకుండా లోపలకు వెళ్ళిపోయింది. లలిత చర్యకు ఆశ్చర్యపడ్డా. స్త్రీలు ఎంతలేసి పనులకైనా వెనుదీయరన్నమాట నిజమేసుమా! ...... ఇంటికి వెళ్లెను కాని నిద్రపట్టలేదు. లలితప్రేమ తెలిసికొనలేకున్నాను. కొండంత ఆశతో వచ్చిన లలితను నిరాశా పరురాలినిగా చేసి మహాపాపమును ఒడిగట్టుకున్నా. కానియెట్లు? వివాహిత. సంఘ నిబంధనలకు కట్టువడి యిట్టి పాపకార్యము చేసితిని. ఇంతకూ లలితనన్ను గాఢముగా ప్రేమించి నన్ను అనుసరించుటకు సాహసించినదా? కాకేమి? అటులయిన నేనేల సాహసించలేదు? సాహసించిన మాయిరువుర తలిదండ్రులకూ అపకీర్తి తెచ్చినవాడ నగుదునేమో? ఎట్లయినా నన్నంతగా ప్రేమించిన స్త్రీని అట్లు ఏడ్పించుటతగదు. "మోహన్! నిన్నే నామనసారా ప్రేమించేను. నన్ను ఎప్పటికైనను తీసికొనిపొమ్ము" అని వెక్కి వెక్కి ఏడుస్తూ లలిత అన్నమాటలు నాహృదయమును భేదించుచున్నవి. కాని సంఘమునకు వెరచితిని. లలితా నీవు అవివాహితవైనచో ఎంత బాగుండెడిది. కాని దైవకృప యిట్లున్నది. అని ఆలోచిస్తూండగనే తెల్లవారింది.

ప్రయాణసన్నాహం చేసుకొని గోపాలరావుగారింటికి వెళ్ళా. లలిత కనిపించింది. కాని ముఖము వాడియున్నది. నిన్నరాత్రి కనిపించినదీన భావమింకను లలితముఖమునందు కనిపించుచున్నది. నాహృదయమాందోళనపడెను. లలితతోనూ, గోపాలరావుగారితోనూ చెప్పి బయలుదేరేను.

మదరాసు వెళ్ళేను. వెళ్ళినప్పటినుంచీ నామనస్సునందేదో ఆందోళన. ఇలా నాలుగురోజులు గడిచాయి. ఒకరోజున లెక్చరుహాలుకి వెళదామని సిద్ధంగా నున్నా. ఇంతలో ఒక టెలిగ్రాం వచ్చింది. అందులో యిలావుంది.

లలిత— చాలజబ్బుగానున్నది— నిన్నుచూడాలని యుంది—తక్షణం బయలుదేరు.

గోపాలరావు.

శెలవువ్రాసి బయలుదేరాను. ఎకాఎకిని గోపాలరావుగారింటికి చేరుకొన్నేటప్పటికల్లా వారి గృహము చాలా అల్లకల్లోలంగా యున్నది. గోపాలరావుగారు దీనంగా లలిత మంచాప్రక్కనే కూర్చొన్నారు. డాక్టరులు మందులిచ్చుచునే యున్నారు నేను లలితమంచందగ్గరే కూర్చొన్నా. "అమ్మా! మోహన్‌వచ్చాడు. ఒక్కసారి చూడు తల్లీ" అన్నారు. గోపాలరావుగారు. ఆమాట విని "మోహన్‌వచ్చావా" అంది నాకేసి చూస్తూ. "అవచ్చాను. లలితా నీవంట్లో ఎలావుంది" అన్నా. నామాటకు సమాధానము చెప్పకుండగనే నాచేయి తనగుండెలమీద పెట్టుకొని. "మో-హ-న్! నిన్నే ప్రేమించేను" అని కళ్ళవెంబడి నీళ్ళుకార్చింది. లలిత మరి మాట్లాడలేదు. అంతా గొల్లుమన్నారు. ఈకటిక సంఘమునకు కట్టువడినా లలితను గోల్పోయి జీవశ్చవము వలె నేను మాత్రము బ్రతికియున్నా. కాని ప్రేమజ్యోతిదే దీవ్యమానంగా వెలుగుచున్నది. ఇక శెలవు.